నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 18, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు



## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేపట్టామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటణలో తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుంచి 25 వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మ్డ్, సివిల్ ఫోర్స్‌తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల లోపలకి అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని అన్నారు.

# కనుల పండుగగా సీతారాముల కళ్యాణం



## మార్మోగిన శ్రీరామ నామస్మరణలు





నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రెండో భద్రాద్రిగా పేరొందిన నల్లగొండలోని రామగిరి రామాలయంలో బుధవారం శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతా రామచంద్రుల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. పండితులు వేద మంత్రోత్సవాల మధ్య శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి వార్లను సుందరంగా అలంకరించి మధ్యాహ్నం 12 గంటలకు శోభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్ర కర్కాటక రాశి అభిజిత్ లగ్న ముహుర్తాన దశరథ కుమారుడు జనక మహారాజు కుమార్తె సీతాదేవికి మంగళ వాయిద్యాలు, మంత్రోత్సవాల మధ్య వేద పండితులు కళ్యాణ తంతు నిర్వహించారు. ముందుగ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలు ముత్యాల అభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. తొలుత విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. కంకణ దారుణ చేసి సాంప్రదాయబద్ధంగా వేడుకను నిర్వహించారు. వేద మంత్రాలు నడుమ ఉత్సవ మూర్తులకు జీలకర్ర బెల్లం పెట్టి కన్యాదానం పర్వాన్ని నర్విహించి వేద పండితులు రాముని చేత సీతమ్మ మెడలో మాంగళ్య ధారణ గావించి తలంబ్రాలు వేడుక జరిపి కళ్యాణ తంతును అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య దంపతులు, మున్సిపల్ చైర్మన్ గురు శ్రీనివాసరెడ్డి మాలతి, దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్లు భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ సీఎంఆర్ రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు

## ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్




చివ్వెంల, మేజర్‌న్యూస్ : జిల్లాలో సీఎంఆర్ రైస్ అందిచని కొన్ని రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఒక ప్రకటణలో తెలిపారు. మంగళవారం రోజున పెండింగ్ సిఎంఆర్ రైస్ మిల్లులపై నియమించిన విజిలెన్స్ అండ్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ ముమ్మర తనిఖీలు చేసి పెద్ద మొత్తంలో తేడాలను గమనించి పూర్తి నివేదిక అందించారని తెలిపారు. తిరుమలగిరి, కోదాడ మిల్లులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిల్లు యాజమాన్యాలపై ప్రభుత్వం నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతి మిల్లు యొక్క నివేదికలను ప్రభుత్వానికి పంపిచడం జరిగిందని ఇంకా కొన్ని మిల్లుల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ సిఎంఆర్ అందిచకపోతే అట్టి వాటిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని కలెక్టర్ ఒక ప్రకటణలో తెలిపారు.

## సూర్య ఎఫెక్ట్

# "స్పందించిన అధికారులు"

## వైస్ ఎంపీపీకి ఇంఛార్జ్ ఎంపీపీగా గ్రీన్ సిగ్నల్

## నేడు ఇంఛార్జ్ ఎంపీపీగా కట్కూరి బాధ్యతల స్వీకరణ

మర్రిగూడ మేజర్ న్యూస్: "ప్రశ్నార్థకమవుతున్న నూతన ఎంపీపీ ఎన్నిక" వైస్ ఎంపీపీకి ఇంఛార్జ్ ఎంపీపీగా బాధ్యతలు ఇవ్వకపోవడంలో ఆంతర్య ఏంటి?" అనే శీర్షికలతో సూర్య దినపత్రికలో సోమవారం ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. స్పందించిన ఎంపీడీవో మునయ్య జిల్లా పరిషత్ కార్యాలయంనకు సమాచారం అందించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం వైస్ ఎంపీపీగా ఉన్న కట్కూరి వెంకటేష్ గౌడ్‌ను ఇంఛార్జీ ఎంపిపీగా నియమించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఎంపీపీ కార్యాలయంలో వెంకటేష్ గౌడ్ ఇంచార్జీ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక నూతన ఎంపీపీ ఎన్నిక ప్రక్రియకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదని ఎంపీడీవో తెలిపారు.

# ఎంపీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలి

వివరాలు 8లో

# 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

## డిలర్లు అక్రమాలకు పాలుపడితే కఠిన చర్యలు సివిల్ సప్లాయి అధికారి శ్రీనివాస్ గౌడ్

డిండి,మేజర్‌న్యూస్; చేర్కుపల్లి కేంద్రంగా ఎంతో కాలంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం అదికారులు అరికట్టనున్నారా,,,? అంటే అవును అనవచ్చు గత నేల రోజులుగా అటు పోలీస్ వారు, ఇటు సివిల్ సప్లాయి అదికారులు దాడులు చేస్తు రేషన్ బియ్యం అక్రమంగా తరిలించే వారిని పట్టుకుంటు కేసులు నామోదు చేయడం విశేషం. అసలు దారులు ఇంకా చిక్కలేదని వారిపై దాడులు జర్గటం లేదా,,,? అని పలు విమర్షలున్నాయి. వివరాల్లోకి వెల్లితే బుదవారం దేవరకొండ సివిల్ సప్లాయి అధికారి శ్రీనివాస్ గౌడ్ తనకు అందిన సమాచారం మేరకు, డియస్ఓ వెంకటేశ్వర్ల ఆదేశాను సారం చేర్కుపల్లి వద్ద కాపుకాచి 22 క్వింటాల్ల రేషన్ బియ్యం టియస్ 05 యుఎ 7795 వాహనంలో చందంపేట మండలం నలచేలమల గ్రామానికి చేందిన ముత్యాలు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. సదరు బియ్యం చేర్కుపల్లి లోని ఓ మిల్లులో దించుతుండగా పట్టుకొవడం విశేషం. సదరు వాహానాన్ని వాహన యాజమాని పై కేసు నామోదు చేసి బియ్యం డిండి పోలోలిస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా డిటిసియస్ శ్రీనివాస్ స్తానికంగా వేలేకర్లతో మాట్లాడుతు, చందంపేట మండలం పెద్దమునిగల్, కాంబాల పల్లి తదితర గ్రామాల నుండి కొనుగోల్ చేసి తలిస్తున్నారని అన్నారు. రేషన్ డిలర్లు అక్రమాలకు పాలుపడిన, అక్కడే కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వినియోగదారులు బియ్యం ఉపయెగించదలిచితేనే కొనాలని, అలా కాకుండా అమ్మకానికి పెట్టినచో రేషన్ కార్డు పోతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిసున్న ఈ పథకం వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని, సివిల్ సప్లాయి అదికారులతో సహాకారించాలని, ఈ లాంటి అక్రమాలు జర్గుతున్నచో సమాచారం 9848849126 ఇవ్వాలని కోరారు. రేషన్ బియ్యం కోన్నా అమ్మిన నేరంమని చర్యలు తప్పవని తెలిపారు. డిలర్లు వినియోగదారులకు సరైన సమయంలో రేషన్ ఇవ్వాలని, ఎవరు కొనవద్దని హెచ్చరించారు.



# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైవు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైవు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ.11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్దీ కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్రపదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్రపదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తర్రపదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?


# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు. రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

సూర్య



# ఘనంగా సీతారాముల కళ్యాణం



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి-దీప్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కళ్యాణ మహోత్సవానికి హాజరైన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పిల్లి ఆంజనేయులు చంద్రకళ దంపతులు, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు,కాంగ్రెస్ నాయకులు మజ్జిగపు అశోక్ రెడ్డి,,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, మాజీ జెడ్పిటిసి యడవెల్లి సోమశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు చిట్టిపోలు శ్రీధర్, మిట్టపల్లి శ్రీనివాస్, కాకునూరు శ్రీనివాస్, జూపల్లి కోటేష్, బక్కతట్ల శ్రీను, సైదులు, సింగారపు నగేష్, ఎడవెల్లి రంజిత్, రాపోలు శ్రీనివాస్, గంపల సత్యనారాయణ, పిట్టల ఏడుకొండలు, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలో



పలు దేవాలయాల్లో వీటి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి, రామగిరి రామాలయం, రైల్వే హెడ్ కోటర్స్ హనుమాన్ దేవాలయం, క్రాంతి నగర్ హనుమాన్ దేవాలయం, గొల్లగూడ రాములవారి దేవస్థానం, గందవారి గూడెం హనుమాన్ దేవాలయం, డీవీకే రోడ్ కనకదుర్గ కాలనీ హనుమాన్ దేవాలయలయాలలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నల్లగొండ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ కుటుంబ సభ్యులతో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 ఏళ్ల నిరీక్షణ తర్వాత అయోధ్య లో భవ్య రామ మందిరం నిర్మాణం తరవాత జరిగే మొట్టమొదటి ఈ శ్రీరామ నవమి మహోత్సవం ఎంతో విశిష్టమైనది గర్వంగా అని చెప్పుకోవాలి ఈరోజు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందంటే ఆ గొప్పతనం రాముల వారి దీవెనతో నరేంద్ర మోడీ పాలనలో ముందుకు పోతుంది కావున ప్రతి భారతీయుడు శ్రీరామ నామం తో భవ్య రామ మందిర నిర్మాణం తర్వాత శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అందరూ నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలవాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతున్న సందర్భం ఇది శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు దాదాపు నల్లగొండ పార్లమెంటు పరిధిలోని 500 దేవా దేవాలయాలకు సీతారాములవారికి కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు అందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత్ క ఆవాజ్ ఏక్ హీ హై జై శ్రీరామ్ శ్రీరామనవమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం తర్వాత జరుపుకోబోయే మొట్టమొదటి శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావించాలి రాబోయే ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీలో నరేంద్ర మోడీ నల్లగొండలో శానంపూడి సైదిరెడ్డిని లోక్సభ పంపియాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి లింగస్వామి, వార్డు కౌన్సిలర్లు రావిరాల వెంకట్ కంకణాల నాగిరెడ్డి బొజ్జ నాగరాజు, దాసరి సాయి గారు, వంగూరి రాఖి,రావిరాల కాశమ్మ, మల్లేష్ గడ్డం మహేష్, రేవల్లి కిరణ్, టంగుటూరి శ్యామ్,సాగర్ రెడ్డి సుధాకర్ రెడ్డి శాంతి స్వరూప్, నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హాయలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం. కేశవరెడ్డి నవల 'అతను అడవిని జయించాడు' ఒక దృశ్యకావ్యమనే చెప్పాలి. అల్లం శేషగిరిరావు రాసిన వేట కథల్లోనూ అడవి ఔన్నత్యం రూపుగడుతుంది. తెలుగు కవులకీ, కథకులకీ అడవి గొప్ప ప్రేరణ, తరగని ఇతివృత్తం.

ఇవాళ నల్లమల్లలో యురేనియం తవ్వకాలంటే మండిపడుతున్న కవులు, రచయితలు తమ కలాలకు పదునుపెట్టారు. అడవిని స్మరిస్తున్నారు. అడవి వస్తువుగా కవిత్వాన్ని సృజిస్తున్నారు. నిజానికి గొప్ప సాహిత్యసృష్టికి అడవులే కదా మూలం. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల్లో అరణ్యాల వర్ణన కమనీయం. బెజ్జారవు రవీందర్ రాసిన 'తాటక' నవల అడవుల్ని నిర్మూలించే వారికీ, వాటిని కాపాడుకోవాలనుకునే వారికి మధ్య జరిగిన ఘర్షణని ప్రతీకాత్మకంగా చూపింది. అడవుల్లేని ప్రపంచాన్ని ఊహించగలమా? అడవుల్ని నిర్మూలిస్తేనే విద్యుత్ వెలుగులు లభిస్తాయంటే ఆ వెలుగులు ఎవరికోసం? ఎందుకోసం? అనే ప్రశ్నలు సహజం. అరణ్యం పట్ల సృజనశీలుర అమేయమైన మమకారమే ఈ ప్రశ్నలకు మూలం. ఇది అరణ్యాలను కాపాడుకునే దిశగా క్రియాశీలతని సంతరించుకోడం ఇవాల్టి అవసరం.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకొని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





డిండి, మేజర్‌న్యూస్ ; శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుదవారం మండల పరదిలోని డిండి, చేర్కుపల్లి, పాతకొనకోల్, తౌక్లాపూర్, కామేపల్లి, టి. గౌరారం, ఖనాపూర్ నమిలిపూర్ తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో స్వామివారి కళ్యానాన్ని వైబవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డిండి ఎమ్‌పిటిసి ఎటి.రాదికకృష్ణ డిండి, పాతగోనకొల్ గ్రామాల్లో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. డిండి మండల కేంద్రంలోని చేన్నకేశ్వారాయంలో ఘణంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు. వదువరుల తరుపున డిండి వ్యాపార వెత్త గాదే కుమారస్వామి, హైమావతి దంపతులు, వదువు తరుపున కాసం రామస్వామి లలితమ్మ దంపతులు బాద్యతలు నిర్వహించారు. అనంతరం దాతల సహాకారంతో భక్తులకు సరిపడ వసతులు కల్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో మహిళలు, భక్తులు గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఆలయ కమిటి అధ్యక్షులు హనుమాండ్ల కేశవులు మాట్లాడుతు భక్తులు అదిక సంక్యలో పాలోఓగని స్వామివారి వేడులకులు తిలకించినందకు కార్యక్రమాలను విజయవంతం చేసినందకు ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.

**నల్గొండ అర్బన్ :** శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం నాడు ప్రకాశం బజార్‌లో



ఘనంగా నిర్వహించారు. జగిని వెంకన్న మాట్లాడుతూ జగిని టెక్స్‌టైల్స్ ముందు గత 40 సంవత్సరాల నుండి శ్రీ సీత రామ కళ్యాణం ప్రకాశం బజార్ జగిని టెక్స్‌టైల్స్ ముందు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణం తిలకించటానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒకరికి స్వామి వారి తలంబ్రాలు ఇవ్వడం అన్నాదాన కార్యక్రమం దాదాపుగా రెండు వేల మందికి భోజనం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిని వెంకన్న, గార్లపాటి గిరి, శ్రీను, మల్లేష్, శ్రీనివాస్, మధు, చంటి, రామకృష్ణ, కరుణాకర్, అశోక్, బండారు శ్రీను, పోలీస్ శాఖ, తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లొ శ్రీరామ నవమి సంధర్బంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యం లొ స్వామి వారి కళ్యాణం భక్తులు తిలకించి తరించి పోయారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యం లో అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ లు, కమిటీ సబ్యులు, స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

**నడిగూడేంలో..** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లొ శ్రీరామ నవమి సంధర్బంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం లో రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలొ స్వామి వారి కళ్యాణం భక్తులు తిలకించి తరించి పోయారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్‌లు, కమిటీ సబ్యులు, స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి సాగర్ :** మండల కేంద్రంలోని సీతారాముల కళ్యాణ మహోత్సవం



సందర్భంగా స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీర్ద ప్రసాదాలు, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు శాగం రాఘవరెడ్డి, శాగం పెద్దిరెడ్డిలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్పందన ఫౌండేషన్ వారు తీర్ద ప్రసాదాలు చల్లని మజ్జిన పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఇకముందు కూడా ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టాలని వారు చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి, అంజిరెడ్డి, వీరారెడ్డి, నాగిరెడ్డి, రామంజి రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సైదయ్య, సైదిరెడ్డి, కృష్ణభాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, ఎల్లయ్య, అంజిరెడ్డి, బ్రహ్మం, స్పందన ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస రెడ్డి, భాస్కర్ రెడ్డి, కనకల్ రెడ్డి, రామ్ రెడ్డి, కిర ణ్ కుమార్‌రెడ్డి, జాన్ రెడ్డి, సాయిబాబా, భక్తుల పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి



రామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, శేషు శర్మ, సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, కొండరాజు, పెద్దబోయిన అజయ్, పలువురు గురు స్వాములు గ్రామ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ చంద్రమౌళీశ్వర







దేవాలయంలో ఎంతో వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొనడం జరిగింది. గన్యానాయక్ తండాలో జరిగిన స్వామి వారి కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామస్తుల తో కలిసి స్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సీతరాముల కళ్యాణ వేడుకలో పాల్గొనడ సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్సి సలహాదారు పసునూరి యుగుంధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నీలా లక్ష్మయ్య, కామిశెట్టి పాండరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మేళ్లచెరువు :** శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పితృవాక్కు పాలకుడు, ప్రజా వాక్కు పాలకుడు శ్రీరాముడు అని రాజుల, రాచరిక వ్యవస్థ ఉన్న కాలంలోనూ సత్యం, న్యాయం, ధర్మంతో ప్రజల మాటకు విలువనిస్తూ ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయ వ్యక్తి శ్రీరాముడి అని ఆమే పేర్కొన్నారు. మనం ఉన్న ఈ ప్రజాస్వామ్య పరిపాలన కాలంలో ప్రజలకు మరింత జవాబు దారితనంతో పాలన అందించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితమైన జవాబుదారితనంతో ఉందని తెలిపారు. భద్రాచల సీతారామచంద్ర స్వామి కళ్యాణం అసలైన మత సామరస్యానికి, లౌకిక వాదానికి ప్రతీకగా నిలుస్తుందని, కులీ కుతుబ్‌షా కాలం నుంచి ఇప్పటి వరకు సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సీతా రాముల అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు.

**చివ్వెంల :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సూర్యాపేట పట్టణం అంబేద్కర్ నగర్‌లోని రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

**నూతనకల్ :** మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో రెండవ భద్రాద్రిగా









పేరుగాంచిన శ్రీ సీతరామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కల్యాణానికి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా తిలపించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎదురుకోలు ఉత్సవం నిర్వహించిన అనంతరం ద్వజా రోహణ కార్యక్రమంలో భాగంగా గరుడ ముద్దను ఎగరవేశారు.గరుడ ముద్దను అందుకుని ఎవరైతే దానిని సేవిస్తారో వారికి సంతాన ప్రాప్తి, అష్టైశ్వర్యాలు, అత్యంత శుభం కలుగుతుందని ఇక్కడి భక్తుల దృఢ నమ్మకం స్వామివారి కల్యాణా నికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణా నికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలతో పాటు ఎర్రపహాడ్‌లో దేశ్ముఖ్ జెన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో ఆలయ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ఆలయాలలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, నాయకులు దరిపెల్లి వీరన్న,అనంతుల శ్రీనివాస్, ఇరుగు కిరణ్ కుమార్, కనకటి పల్ల వెంకన్న, కనకటి నగేష్, కాసం ప్రసాద్, మెంచు కనకమల్లు, ఉదయ్, సోమనస్సు, రామ్మల్లు, బోయిని మహేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా దేవాలయ కమిటీ చైర్మన్ ఆహ్వానం మేరకు సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి శ్రీరామనవమి పండుగ సందర్భంగా దేవాలయానికి విచ్చేసి, స్వామివారి కల్యాణ మహెూత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం అని ఆయన అన్నారు. సీతారాముల విశిష్టతను ఆయన కొనియాడారు. సీతారాముల పవిత్ర బంధం భావితరాలకు ఆదర్శం అని అన్నారు. ఎమ్మెల్సీని దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, మాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ మోహన్ రావు,పట్టణ నాయకులు కొమ్మన బోయిన చంద్రశేఖర్ గౌడ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్, తారానగర్, ఆదర్శ్ నగర్, బాపునగర్, సురభి కాలనీ, ఆర్ జి కే, పాపిరెడ్డి కాలనీ, నల్లగండ్ల హుడా, శ్రీరామ్ నగర్ కాలనీ, ఏ పి హెచ్ బీ కాలనీ లో వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కల్యాణ మహోత్సవంలో హాజరై స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా రాగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మరియు డివిజన్ ప్రజలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమై నదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని కార్పొరేటర్ తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషా లతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామ చంద్రమూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రామ్ మెహన్ రెడ్డి, గోపాల్ యాదవ్, కొండల్ రెడ్డి, రాగం అభిషేక్ యాదవ్, పవన్, మహేష్, జనార్ధన్ రెడ్డి, యాదగిరి గౌడ్, జనార్ధన్ గౌడ్, విజయందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజు ముదిరాజ్, మహేష్ చారీ, రవి, కుమార్, కోదండరాం, వెంకట్ రెడ్డి, శేఖర్, రంజిత్, రవి కిరణ్, సురేందర్, మహేందర్ సింగ్, సత్యనారాయణ, రమేష్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## సీతారాముల కల్యాణోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ అరుణోదయ కాలనీలలో,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అపర్ణ సైబర్ కమ్యూని గేటెడ్ కమ్యూనిటీలో, నల్లగండ్ల హుడా లేఔట్,మియపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీ రామాలయం ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి అల్లుడు రాజేష్ రెడ్డి,నాయకులు మనెపల్లి సాంబశివరావు,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు,డీసీసీ ఉపాధ్యక్షులు బోల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కే.సురేష్ గౌడ్,నవీన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మనోజ్,రవి కుమార్,రాంబాబు,నవీన్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# 'కృష్ణప్రదీప్ నుంచి నలుగురికి యూపీఎస్సీ ర్యాంకులు

## విజేతలను అభినందించిన కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ



హైదరాబాద్,మేజర్ న్యూస్: దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూపీఎస్సీ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్ తో పాటు, ఇంటర్వ్యూలో కూడా నెగ్గి.. ర్యాంకులు సాధించినవారిలో నలుగురు కృాఎష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ పొందినవారు ఉన్నారని ఆ సంస్థ చీఫ్ మెంటార్ డాక్టర్ సీహెచ్ భవానీశంకర్ తెలిపారు. షాహి దర్శిని (112), ధీరజ్ రెడ్డి (173), సమీక్ష ఝూ (362), నాగ సంతోష్ అనూష (818) తదితరులు మెయిన్స్, ఇంటర్వ్యూలకు పర్సనల్ మెంటార్ షిప్ కూడా తీసుకుని విజయం సాధించారు. కేపీఐఏఎస్ గా ప్రసిద్ధి చెందిన ఈ అకాడమీ వారి ఢిల్లీ, హైదరాబాద్ బ్రాంచీలలో కొన్ని వందల మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా శిక్షణ పొందారు. అనేకమందిని ఐఏఎస్, ఐపీఎస్, ఇతర సర్వీసులకు పంపడంలో 20 సంవత్సరాల ప్రస్థానం గల కృాఎష్ణ ప్రదీప్ కృాఎతకృాఎత్యులయ్యారు. ఢిల్లీలోని కేపీఐఏఎస్ శిక్షణ కేంద్రంలో దాదాపు 500 మంది వరకు ఇంటర్వ్యూలకు శిక్షణ పొందారు. 275 మార్కులున్న ఈ ఇంటర్వ్యూకు కృాఎష్ణ ప్రదీప్ తో పాటు చీఫ్ మెంటార్ డాక్టర్ భవానీశంకర్ వ్యక్తిగత పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. తెలుగు సంస్థ అయిన కృాఎష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం గర్వించదగ్గ విషయం. మొదటి ర్యాంకర్ అయిన ఆదిత్య శ్రీవాస్తవను కృాఎష్ణ ప్రదీప్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు అని ఆ ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ర్యాంకులు పొందినవారందరినీ అభినందిస్తున్నట్లు చెప్పారు.

# గుడిమల్కాపూర్ డివిజన్‌లో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న బి.జె.పి. పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లత

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని బుధవారం కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో బి.జె.పి .హైదరాబాద్ పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థి కె. మాధవి లత పాల్గొని స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేకంగా కె. మాధవి లతను ఘనంగా సత్కరించారు.



# శ్రీరామ జయరామ



సుస్వర సుగుణ కళాభారతి నిర్వహణలో డా.రవిమన్యు ఆర్ట్స్ స్వచ్ఛంధ సేవా సాంస్కృతిక సంస్థ శ్రీరామనవమి సందర్భంగా భక్తిపాటల గానామృతం –సమర్పించారు. ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది. 'శ్రీరామజయ రామ..సీతారామ' శీర్షికన ఈ వేడుక జరిగింది .గాయకుడు రవిమన్యుతో పాటు అఖిల,చల్లాసౌభాగ్యలక్ష్మి ,లక్ష్మీరత్నం ,శృతి ,రాణి, వేణుగోపాలస్వామి, అంజయ్య గుప్త,రామకృష్ణ,వేలూరి రామకృష్ణ సినీగీ తాలను ఆలపించారు. అఖిలారాజేశ్‌లకు సత్కారం జరిగింది. వంశీరామ రాజు,దైవజ్ఞశర్మ,సీహెచ్‌త్రినాథరావు,ఎం.వీ.రమణలు అతిథులుగా పాల్గొన్నారు.ఆనందరెడ్డి పాల్గొన్నారు.

# 'అంబాజీ'కి విశిష్ట పురస్కారం



చిత్రకారుడు సీవీ అంబాజికి తెలుగు విశ్వవిద్యాలయం విశిష్టపురస్కారంతో రేపు 19న ఉదయం 11గంటలకు సత్కరించనుంది.వీసీ ఆచార్య తంగెడ కిషన్‌రావు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, కవి డా.ఏనుగు నరసింహారెడ్డి అతిథులుగా పాల్గొంటారు. ఈమేరకు రింగురామ్మూర్తి,రిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్‌లో ఓ ప్రకటనలో తెలిపారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వేడుక జరుగుతుంది.

# 20న వారణాసి నాగలక్ష్మి పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః వారణాసి నాగలక్ష్మి రచించిన 2 పుస్తకాల ఆవిష్కరణసభ ఈనెల 20 శనివారం సా.6గం.లకు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు.'శిశిరసుమాలు' కథాసంపుటి ,'కలవరాలూ–కలరవాలూ' కవితాసంపుటి–పుస్తకాలు ఆవిష్కరింపబడ్డాయి.నెల్లుట్ల రమాదేవి సభాధ్యక్షత, ప్రముఖకవి కే.శివారెడ్డి పుస్తకాలను ఆవిష్కరిస్తారు.డా.కొండపల్లి నీహారిణి,డా. అమృతలత,మణి వడ్లమాని తదితర సాహితీవేత్తలు అతిథులుగా పాల్గొంటున్నారు. కే.రామాచారి,డా.ప్రభాకర్ శిష్యబృందంచే వారణాసి విజయలక్ష్మి రచించిన లలితగీతాలాపన నిర్వహించనున్నారు. ఈమేరకు రచయిత్రి వారణాసి నాగలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

## జనప్రియ హెూమ్స్ శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయలో వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణం - అన్నదానం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు, కాలనీ వాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట



జనప్రియ హోమ్స్ లోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో బుధవారం శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం విశేషంగా హాజరైన భక్తుల ఆనందోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీ మాన్ పరవస్తు రంగాచార్య స్వామి వారి పర్యవేక్షణలో ఆలయ కమిటి ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో విష్ణు జయశ్రీ దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణం జరిపించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు, సెక్రటరీ మహేష్ బాబు, సాంబశివరావు, పవన్‌కుమార్‌గుప్తా, శాంతశ్రీ, సుజాత, వెంకటేశ్వర్‌రావు, పల్లవి, స్వరూప, గీత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడు ధర్మసంస్థాపనార్థం అవతరించిన పుణ్యపురుషుడు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి ,జి రామన్ గౌడ్ లు హిమాయత్ నగర్ డివిజన్లోని పలు రామాలయాల్లో జరిగిన కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు. శ్రీరాముని పట్టాభిషేకం, సీతారాముల కళ్యాణం మహోత్సవాలను ఘనంగా జరిపించి ఆశీస్సులను అందుకున్నారు. పుణ్యమూర్తి శ్రీరాముడు తల్లికిచ్చిన మాట కోసం 14 సంవత్సరాలు అరణ్యవాసం, రావణ సంహారం జరిపి సతీసమేతంగా అయోధ్యలో ఇదే రోజు పట్టాభిశక్తుడయ్యాడని తెలిపారు. సీతారాముల కళ్యాణం కూడా ఇదే రోజున ఘనంగా జరుపుకోవడం హిందువుల సంస్కృతి అని చెప్పారు. ధర్మ సంస్థాపనార్థం శ్రీరాముడు భూమిపై అవతరించాడని వెల్లడించారు. దేశంలోని ప్రజలంతా సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉంటే అది రామరాజ్యముగా హిందువులు భావిస్తారని అన్నారు. స్వాతంత్ర అనంతరం మహాత్మా గాంధీ కూడా భారతదేశం రామరాజ్యంగా వెలిసిల్లాలని భావించారని

## హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు

చెప్పారు. అనంతరం సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని శ్రీరామ దంపతుల ఆశీర్వచనాన్ని అందుకున్నారు. తన డివిజన్ లో కూడా ప్రజలు సిరిసంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని సీతారాములను వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం భక్తులకు వడపప్పు, పానకం, నైవేద్యాన్ని పంపిణీ చేశారు. డివిజన్లోని వీధులన్నీ సీతారాముల నా వంతు మారుమొగాయి. సీతారాముల కళ్యాణాన్ని డివిజన్ ప్రజలు బస్తీలలో ఘనంగా జరిపించడం చాలా ఆనందంగా ఉన్నదని కార్పొరేటర్ దంపతులు అన్నారు. డివిజన్లోని ముత్యాల బాగ్, జనార్ధన్ బాడ, దత్తానగర్ ,ఆదర్శ బస్తి ,విటల్వాడి, రాజ్ మహల్ మరియు ఇంద్రానగర్ బస్తీలలో అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవాలలో ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు. హిందువుల పండుగలలో శ్రీరామనవమి గొప్ప పండుగని వారు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్లో కుల, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం ప్రజలు అత్యంత భక్తితో వారి బస్తీల్లో ఈ పండగను జరుపుకోవడం తమకెంతో గర్వకారణం అని వెల్లడించారు. ఉదయం నుంచి డివిజన్లోని ప్రతి దేవాలయం భక్తులతో కిటకిటలాడటం శ్రీరాముని మహత్యము అని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురిసి ప్రజలంతా సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని సీతారాములను వేడుకున్నట్లుగా వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి కార్యాలయంలో సీతారాముల విగ్రహాలను చేతపట్టి పుణ్య దంపతుల పట్ల తమకు ఉన్న భక్తిని కార్పొరేటర్ దంపతులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి నియోజకవర్గంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై రాములవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి రామాలయంలో, వసంత నగర్, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 2, బాలనగర్, బోయిన్పల్లి, హస్మత్ పేట్, బేగంపేట లలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు శ్రీరామనవమి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులందరూ సుఖసంతోషాలతో పిల్ల పాపలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీత మహేందర్ రెడ్డి తనయ మనిషారెడ్డి , పుష్ప రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, యాదగిరి, రాజేందర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీగా ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.. గురు ప్రసాద్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కేపిహెచ్బి కాలనీ డివిజన్ బిజెపి కన్వీనర్ గురు ప్రసాద్ అన్నారు. కేపిహెచ్బి కాలనీ డివిజన్ బిజెపి కన్వీనర్ గురు ప్రసాద్ నియమితులైన సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురు ప్రసాద్ కూకట్ పల్లి బిజెపి ఇన్చార్జి మాధవరం కాంతారావుకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కోకన్వీనర్ పద్మయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సూర్యప్రకాష్, పాపయ్య గౌడ్ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉన్న సభ్యులందరికీ కలుపుకుని పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావాలని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతున్నారని దీమా వ్యక్తం చేశారు. అందుకోసం ప్రజలు పార్టీల అతీతంగా ఈటెల రాజేందర్ ను మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు.

## అరిజోను ఆవిష్కరించిన వి-గార్డ్

### ముందుతరానికి చెందిన మెల్ట్ రెసిస్టెంట్ ఎకో సేఫ్ వైర్లు, భద్రత సుస్థిరతలో కొత్త ప్రమాణాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల రంగంలో భారతదేశంలోనే పేరెన్నికగన్న వి-గార్డ్ సంస్థ అరిజో వైర్స్ ను ప్రవేశపెడుతోంది. అరిజో వైర్స్.. ఎలక్ట్రికల్ వైరింగ్ టెక్నాలజీలో ఒక అద్భుతమైన ఆవిష్కరణ. అడ్వాన్స్ డ్ ఇ-బీమ్ టెక్నాలజీ మరియు హాలోజెన్ లేని, తక్కువ పొగ వంటి లక్షణాలను అందిపుచ్చుకున్న ఆరిజో వైర్స్.. విద్యుత్ భద్రత సుస్థిరత ప్రమాణాల విషయంలో కొత్త శకానికి నాంది పలుకుతోంది. అరిజో వైర్స్ ఆవిష్కరణ సందర్భంగా వి-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ సిఓఓ వి. రామచంద్రన్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ భద్రత మరియు సుస్థిరత విషయంలో ముందు వరసలో నిలబడే అరిజో వైర్స్ ను ప్రవేశపెడుతున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది. అరిజో వైర్స్ ద్వారా తాము సురక్షితమైన ఉత్పత్తిపై పెట్టుబడి పెడుతున్నందుకు సంతోషించడమే కాదు, శుద్ధమైన, కాలుష్య రహిత భవితకు దోహదపడుతున్నందుకు వినియోగదారులు ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు.వి-గార్డ్ అరిజో వైర్స్ ఆవిష్కరణ కార్యక్రమం బెంగళూరులో తాజ్ వెస్టెండ్ లో అంగరంగ వైభవంగా జరిగింది.దీంతోపాటు మరో రెండు అడ్వాన్స్ డు ఆఫరింగ్స్-సుపీరియో +ఎకో సేఫ్ వైర్స్ ఎలగ్నా ఎంసిబీలను కూడా ఆవిష్కరించారు. ఇవి వి-గార్డ్ ఎలక్ట్రికల్ పోర్ట్ ఫోలియోను మరింత బలోపేతం చేయడమే కాకుండా భద్రతకు, మన్నికకు పెద్దపీట వేస్తూ అత్యున్నత నాణ్యత గల ఉత్పత్తుల తయారీలో సంస్థకు గల నిబద్ధతను చాటి చెబుతాయి.అరిజో వైర్స్ వినియోగదారులకు తిరుగులేని మనశ్శాంతిని అందిస్తుంది. భారతీయ హౌజింగ్ వైర్స్ కేబుల్స్ మార్కెట్ వృద్ధి చెందుతూ 9%- 10% వృద్ధి రేటుతో 22- 25,000 కోట్ల రూపాయలను చేరుకోనున్నదని అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో,సురక్షితమైన పర్యావరణహితమైన పరిష్కారాలకు డిమాండ్ పెరుగుతోంది.తన అధునాతన, అద్భుతమైన ఇ-బీమ్ ప్రాసెసింగ్ టెక్నిక్ తో అరిజో వైర్స్ ఈ డిమాండ్ ను అధిగమించగలదు. సాంప్రదాయక మైన ఎఫ్ఆర్ పివిసి వైర్లతో పోలిస్తే 75% అధికం గా కరెంటును తీసుకువెళ్లగల సామర్థ్యాన్ని అరిజో వైర్స్ కలిగి ఉంది. ఈ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అరిజో వైర్స్ యొక్క ఎలక్ట్రికల్ భౌతిక సామర్థ్యం రెండింటినీ ద్విగుణీకృతం చేస్తోంది. దాంతోపాటు వాటిని 90 డిగ్రీల సి నిరంతర ఆపరేషన్ కు దీటుగా నిలువుతోంది. ఫలితంగా, ఉష్ణ నిరోధక, మెల్ట్ రెసిస్టెంట్, అగ్ని నిరోధకంగా రూపొందిన అరిజో వైర్స్.. షార్ట్ సర్క్యూట్ల బెడదను,అగ్ని ప్రమాదాలను గణనీయంగా తగ్గి స్తాయి.తద్వారా గృహాలు,వ్యాపార సముదాయాలకు చక్కటి భద్రతను అంది స్తాయి. అరిజో వైర్లు లెడ్ రహిత, కాన్సర్ కారకాలు లేని ముడి పదార్థాలతో ఆర్ఓ హెచ్ఎస్, ఆర్ఇఏసిహెచ్ ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేయబడ తాయి. పైగా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సులేషన్ నుంచి విషవాయువులు వెలు వరించవు కూడా, కాబట్టి అరిజో వైర్స్ పర్యావరణహితమైనవే కాదు, విని యో గదారుల కు చక్కటి భద్రతను అందిస్తాయి కూడా. అత్యున్నత వాహకత కోసం 99.97% శుద్ధమైన కాపర్ తో తయారు చేయబడిన అరిజో వైర్స్ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉంది. పైగా దీనికి ప్రతిష్ఠాత్మకమైన కన్ఫార్మిటీ యూరోపియన్ సర్టిఫికేషన్ (సిఇ) కూడా లభించడం గమనార్హం. చక్కటి సౌలభ్యం మన్నిక ను దృష్టిలో ఉంచుకుని డిజైన్ చేసిన అరిజో వైర్స్.. ఇన్ స్టలేషన్ చేయడానికి అనువుగా ఉంటుంది. తేమను తుడి చిపెట్టే దీని పైక వచం వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా దీర్ఘకాలం మన్నేలా చేస్తుంది. చెదలు, ఎలుకలు పాడు చేయలేని విధంగా అరిజో వైర్స్ ను రూ పొందించడం వల్ల వాటి మన్నిక, స్థితిస్థాపకత మరింత పెరుగుతుంది.

## శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి మహేందర్ నాయక్



కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : శ్రీచక్రిపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంటేశ్వరస్వామివారి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అశేష భక్తజన సందోహం మధ్య దేవాలయ ప్రధాన అర్చకులు, సుప్రసిద్ధ పురోహితులు శ్రీహరి ఆచార్య మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువల నిర్వహించారు. దీనబంధునగర్ సొసైటీ అధ్యక్షులు మాలోతు మహేందర్ నాయక్, దివ్య దంపతులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ, శ్రీరాముడి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని, సీతారాముల కృపతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు చెప్పారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవాలకు హాజరైన తూము వినయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పలు నియోజవర్గాల లో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవాలకు హాజరైన తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, వారితోపాటు మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ జిల్లా బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ. తూము నిఖిల్, వివేక్, బాణాల వెంకట్, అవినాష్, పవన్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరు ఊర వాడా వాడల శ్రీ సీతా రాముల కళ్యాణం జరుగుతుందన్నారు పుణ్య దంపతులైన సీతా రాముల శుభాశీస్సులతో మనఅందరి మనసులు ఎల్లప్పుడు మంచి ఆలోచనలతో నిండాలని ఆశిస్తూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గీతం స్కాలర్ సునీతా ప్రత్తిపాటికి పీహెచ్ డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సునీత ప్రత్తిపాటి గణిత క్వాంటమ్ భౌతిక శాస్త్రాల సంయుక్త పరిశోధనతో డాక్టరేట్ అర్హత సాధించారు. 'సమరూప్యతానుకూల లీ బీజగణితం ఉపయోగించి సూక్ష్మ, మధ్యస్థ అణువుల ప్రకంపన పౌనఃపున్యాల గణింపు అధ్యయనంపై' ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలను సంయుక్తంగా పర్యవేక్షిస్తున్న గణిత శాస్త్ర విభాగం సహ ఆచార్యుడు డాక్టర్ విజయశేఖర్. జాలిపర్తి, భౌతికశాస్త్ర విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ ముల్లేశ్వరరావు బళ్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రఖ్యాత జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం, కొలకత్తా లోని గణిత శాస్త్ర విభాగం ఆచార్యుడు. ప్రొఫెసర్ ఫరూక్ రెహ్మాన్ దీనికి బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించినట్టు తెలిపారు. సునీత ప్రత్తిపాటి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీపీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.రెజా,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్నల సమక్షంలో బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని శాసనసభ్యులు మందుల సామేల్ వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయబడతాయని అన్నారు. అతి కొద్ది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారందరినీ ఆహ్వానించి మీకు ఎల్లవేళలా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మరొకసారి విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరిన వారిలో కనకటి పల్ల వెంకన్న, కనకటి నగేష్‌లతో పాటు సుమారు 200 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, ఆలయ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు, నాయకులు అనంతుల శ్రీనివాస్, ఇరువు కిరణ్ కుమార్, కాసం ప్రసాద్, ఉదయ్, సోమనర్సు, రామ్మల్లు, మహేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మంత్రి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలం దుప్పలపల్లి వద్ద 20 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిప్పర్తికు చెందిన శ్రీకాంత్ మృతి చెందాడు. గర్భవతి అయినా అతని భార్య సుమలత ఇటీవల జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చేరి కవల పిల్లలకు జన్మనిచ్చింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి చేరుకొని సుమలతను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మొగుదాల లింగస్వామి గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన మొగుదాల లింగస్వామి(శంభు)గౌడ్ నియమితులయ్యారు. బుదవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల జానయ్య నియామక పత్రం అందజేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మోగుదాల లింగస్వామి పాత్రికేయల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేశానన్నారు. నా ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డికి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌కి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, గ్రామ బూతు అధ్యక్షులుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.


### కోదాడలో జరిగే

# ఎంపీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం ఖాయం

### పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడ కష్టమే : మంత్రి ఉత్తమ్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : సైనికుల మాదిరిగా కాంగ్రెస్ కార్యకర్తలున్న గొప్ప నియోజకవర్గం కోదాడ నియోజకవర్గం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నడిగూడేం మండల కేంద్రం లోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్‌లో నడిగూడేం, మునగాల, మోతె మండలాల కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. భారత దేశం లోనే మీలాంటి వీర సైనికులు లక్షలాది మంది ఉన్న గొప్ప కాంగ్రెస్ నియోజకవర్గం నల్గొండ అన్నారు. కాంగ్రెస్ సభ్యత్వం చేసినప్పుడు దేశం లో రికార్డు స్థాయి 4లక్షల సభ్యత్వం చేసిన నియోజకవర్గం నల్గొండ అన్నారు. జరుగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీ తో విజయం సాధిస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యే పద్మావతి పైసలు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదన్నారు. నడిగూడేం మండలం1994 నుండి తమను కుటుంభ సబ్యుల మాదిరిగా చూస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కోసం కష్ట పడేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గత ఐదేళ్ళ బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వత బీఆర్ఎస్ మనుగడ కష్టమే అన్నారు. ఈనెల 18న కోదాడ లో జరిగే పార్లమెంటు కోదాడ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి తరలి రావాలన్నారు. ఈ సంధర్బంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి దంపతులను స్థానిక నాయకులు,ప్రజా ప్రథినిధులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో నడిగూడేం మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, జడ్పీటీసీలు బాణాల కవిత నాగరాజు, పందిళ్ళ పుల్లా రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, వైస్ ఎంపిపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపిటీసీ గుండు శ్రీనివాస్, శెట్టి జ్యోతి శ్రీనివాస్ మునగాల మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మోతె మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి,బుర్ర పుల్లా రెడ్డి, మాతంగి బసవయ్య,మాజీ సర్పంచ్ నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నళిని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిమళ్ళ సురేష్, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, రామిని విజయ వర్ధన్ రెడ్డి, రామిని విష్ణు వర్ధన్ రెడ్డి, దున్న శ్రీనివాస్, పద్మ ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి లింగా రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి,గుండు విజయ రామారావు, గుండు లిమగరాజు, పల్లపు శ్రీను, కతిగత విజయ్, షేక్ ఇస్మాయిల్, ఉమా రఘువీర్, గుండు మహేందర్, నమ్మాది స్వామి, నలమద వీరబాబు, నూకపంగు వెంకటేశ్వర్లు పలు మండలాల ఎంపీటీసీలు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులుగ్రామ శాఖల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.





# బిజెపి ఇంటింటా ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని 159 వ బూతు అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుదవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోది ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,దళిత మోర్చా నియోజకవర్గ కన్వీనర్ నీరుడు రాజారామ్, బిజెవైయం నాయకులు ఏర్పుల క్రాంతి కుమార్, పందుల యాదయ్య,మండల నాయకులు యర్రబెల్లి శంకర్ రెడ్డి, బూతు ప్రధాన కార్యదర్శి మిర్యాల శివరాము,ఏర్పల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ

# దళిత మోర్చా మండల అధ్యక్షులుగా పందుల యాదయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల అధ్యక్షు లుగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన పందుల యాదయ్య నియమితుల య్యారు. బుదవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీనీ దళిత మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పని చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించిన మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్యకి మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కి ధన్యవాదములు తెలిపారు.

# లచ్చిరాం బావోజి మృతి బాధాకరం

### ఎమ్మెల్యే బాలునాయక్





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని కొలుముంతల్ పహాడ్‌లోని మంత్రియ తండా గ్రామానికి చెందిన రామావత్ లచ్చిరామ్ బావోజి రాత్రి 2:00 గంటలకు హార్ట్ ఎటాక్‌తో మృతి చెందిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే బాలునాయక్ లచ్చిరాం పార్ధి వదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించడం జరిగింది. వారి వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, ఎంపిటిసి రమావత్ జగన్నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ రవి నాయక్, మాడ్డుల యాదగిరి, రమావత్ లాలు నాయక్, రమావత్ భాస్కర్ నాయక్, జేమ్లా నాయక్, వషిరామ్, నాయక్ పాల్గొన్నారు.